సంపుటం 12 సంచిక 36

రిజిష్టరీ నం H 46 స్థాపితం 1925

గోలకొండ పత్రిక

7-2-1959 హైదరాబాద్ శనివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయా పైసలు

గుంటూరులో శ్రీ వి. కె. కృష్ణమీనన్

గుంటూరు, ఫిబ్రవరి 6

కేంద్ర రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యతోపాటు నేడిక్కడికి వచ్చిన రక్షణమంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల ప్రథమ మహాసభను ప్రారంభిస్తూ న్యాయ విధానంపట్ల ప్రజలలో సంపూర్ణ విశ్వాసాన్ని కలిగించడానికి న్యాయవాదులు కృషి చేయాలన్నారు శ్రీ రఘురామయ్య అధ్యక్షత వహించారు రాష్ట్రమంత్రులనుండి ప్రతినిధులువచ్చి హాజరైనారు డా॥ రాధాకృష్ణన్, స్పీకర్ అయ్యంగార్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రభృతులు సందేశాలు పంపారు శ్రీ కృష్ణమీనన్ మున్సిపాలిటీ నిర్మించబోయే ఏసెన్ టియర్ థియేటర్‌కు శంకుస్థాపన చేశారు కూడా-

కృశ్చేవ్ ఆహ్వానాన్ని ఐక్ పరిశీలిస్తాడట

ఫ్రాంక్‌ఫర్ట్ [జార్జియా] ఫిబ్రవరి 6 భవిష్యత్ పరిణామాలు సోవియటు రష్యాలో పర్యటన శాంతిపరిపోషణకు అవసరమని సూచిస్తే ప్రెసిడెంటు ఐసెన్ హోవర్ కృశ్చేవ్ ఆహ్వానాన్ని స్వీకరించే అంశాన్ని పరిశీలిస్తారని వైట్ హౌస్ ప్రతినిధి జేమ్స్ హాగర్టీ నేడు విలేఖరులకు చెప్పారు అయితే యిప్పుడే సోవియటు రష్యా పర్యటనకు వెళ్ళే స్థితి పాదన ఏదీ ఐసెన్ హోవర్ ముందులేదని హాగర్టీ స్పష్టం చేశారు 21వ కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు ముగింపు సమావేశంలో నిన్న కృశ్చేవ్ ఐసెన్ హోవర్‌ను రష్యాలో పర్యటించమని ఆహ్వానించడం పాఠకులకు విదితమే

ద్వితీయ ప్రణాళిక కాలంలోనే మూడు నదులపై వంతెనలు

జాతీయ రహదార్లను కలుపుతూ నిర్మించబడగలవని శ్రీమందుముల

హైదరాబాద్, ఫిబ్రవరి 6

తుంగభద్రానదిపై రు 26 లక్షల ఖర్చుతో వంతెన నిర్మాణం 1960 లోనూ, కృష్ణానదిపై కాశీ-కన్యాకుమారి జాతీయ రహదారిని కలిపే వంతెన రు 60 లక్షల ఖర్చుతో 1961 లోనూ పూర్తిచేయబడుతాయని కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మందుముల నర్సింగరావు నేడు విలేఖరులకు తెలియజేశారు

గౌతమీనదిపై రు. 170 లక్షల ఖర్చుతో నిర్మించబడే వంతెన, పశ్చిమ గోదావరి జిల్లాలోని వసిష్ఠపై రు.100 లక్షల ఖర్చుతో నిర్మించబడే వంతెనలు వరసగా 1961 మరియు 1963 లో పూర్తవుతాయని మంత్రిఅన్నారు-

తుంగభద్రా, కృష్ణా, గౌతమీనదులపై వంతెనల నిర్మాణం కొనసాగుతున్నది వసిష్ఠపై వంతెన నిర్మాణం యీ సంవత్సరాంతంలోగా ప్రారంభమవుతుంది-



రాష్ట్రంలో 1400 మైళ్ళపొడవు జాతీయ రహదార్లున్నవని ఆయన అన్నారు గోదావరినదిపై భద్రాచలం వద్ద వంతెన నిర్మాణంకూడా ద్వితీయ ప్రణాళికా కాలంలోనే పూర్తవుతుందని మంత్రి అన్నారు

ఉద్యోగులకు గృహనిర్మాణం

రాజధాని నగరంలోని ప్రభుత్వోద్యోగులకు అదనంగాయిండ్లనునిర్మించే నిమిత్తం భూములను స్వాధీన పర్చుకోవాలని ప్రభుత్వము సంకల్పిస్తున్నట్లు మంత్రి చెల్లడించారు

ప్రభుత్వం యిప్పటికే ఆఫీసర్లకు 100, యితరులకు 1000 గృహాల నిర్మించినది, శాసనసభ్యులకు మరో 86 ఫ్యామిలీ క్వార్టర్ల నిర్మాణము పూర్తయింది మరో 14 క్వార్టర్లు బొద్దిరోజులలో పూర్తవుతాయి వారికి హాస్టలు పద్ధతిలో మరో 50 క్వార్టర్ల నిర్మాణం కొనసాగుతున్నది రు 61 లక్షల ఖర్చుతో హైదరాబాదులో వైద్యకళాశాల, తిరుపతిలో రు 12 లక్షలతో పశువైద్యకళాశాల నిర్మించబడుతున్నవని యింకా అనేకచోట్ల ఉన్న కట్టడాలకు విస్తరణలు, కొత్త కట్టడాలు కొనసాగుతున్నవనీ మంత్రి అన్నారు పారిశ్రామిక గృహనిర్మాణ పథకం క్రింద రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో 510 క్వార్టర్లను నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని మంత్రి అన్నారు

హైదరాబాదు-విజయవాడల మధ్య విమాన సర్వీసును ప్రారంభించాలనే ప్రతిపాదన విరమించుకోబడిందని మంత్రి అన్నారు

ఎగుమతుల్ని అధికం చేయాలి

వ్యాపారులకు కేంద్రమంత్రి విజ్ఞప్తి

పాట్నా, ఫిబ్రవరి 6

దేశాభ్యున్నతి దృష్ట్యా ఎగుమతుల్ని శక్తికొలదీ అభివృద్ధి పరచాలని వ్యాపారులకు కేంద్ర వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విజ్ఞప్తి చేశారు

ఎగుమతుల్ని అధికం చేయడానికిగాను ప్రభుత్వం, వ్యాపారులుకూడ కొన్ని త్యాగాలు చేయాలని బీహార్ వాణిజ్యమండలి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయనన్నారు

లఘుపరిశ్రమలకు 600 కోట్ల రూపాయిల కేటాయింపు

ముజఫర్పూర్, ఫిబ్రవరి 6 శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్నయిక్కడ ఉత్తర బీహార్ వాణిజ్య మండలి సమావేశంలో ముచ్చటిస్తూ లఘు పరిశ్రమల అభివృద్ధికి తృతీయ పంచవర్ష ప్రణాళికలో రు 600 కోట్లు కేటాయించబడగలవన్నారు దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదంచేసే విధంగా భారీ మధ్యరకం, లఘు మరియు కుటీర పరిశ్రమల్ని క్రమపద్ధతిలో అభివృద్ధి పరచాలన్నారు

చేతిపనులు. కుటీర పరిశ్రమల ప్రాముఖ్యం

విస్మరించరాదని ఎగ్జిబిషన్‌లో బహుమతి ప్రదానం గావిస్తూ శ్రీ ఇబ్రాహిం వివరణ

శ్రీ జయసేన

హైదరాబాద్, ఫిబ్రవరి 6

దేశ అభివృద్ధి భారీపరిశ్రమల అభివృద్ధిపై ఆధారపడినా, చేతిపనులు, కుటీరపరిశ్రమల ప్రాధాన్యమును విస్మరించలేమని కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం నేడిక్కడ అన్నారు

నేటి సాయంత్రం అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో ఉత్తమ కళాకారులు, స్టాలు యజమానులకు బహుమతుల్ని ప్రదానంచేసిన సందర్భంలో ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి దేశ సత్వరాభివృద్ధి దృష్ట్యా కళాకారుల్ని ప్రోత్సహించడం అవసరమన్నారు చేతిపనులు, కుటీర పరిశ్రమల్ని ప్రోత్సహించడానికితోడు ఆ వస్తువుల నాణ్యం పెరిగేటట్లు చేయాలన్నారు, చేతిపనుల విషయంలో హైదరాబాద్ ఖ్యాతిగాంచినదనీ వీటి నింకా అభివృద్ధిపరచి ప్రోత్సహించాలనీ అయనన్నారు

ఎగ్జిబిషన్ సొసయిటీ అధ్యక్షుడైన రాష్ట్రవాణిజ్యమంత్రి యీ ఉత్సవానికి అధ్యక్షత వహిస్తూ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన నాటినుండి జాతి అభివృద్ధిని సమీక్షించారు రాష్ట్ర ప్రభుత్వం, వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధులతోకూడిన ప్రదర్శన కమిటీ యీ యీ ఎగ్జిబిషన్‌ను ఏటా ఏర్పాటు చేస్తున్నదన్నారు.

ఆహారోత్పత్తి రెట్టింపు చేయాలనే సంకల్పం

వ్యవసాయమంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ ఎ. పి. జైన్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

తృతీయ పంచవర్ష ప్రణాళికాంతానికి ఆహారోత్పత్తిని, రెట్టింపు చేయాలనే ప్రభుత్వ ఆశయాన్ని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడిక్కడ పునరుద్ఘాటించారు

ప్రధాని నెహ్రూ గత బుధవారం నాడు యిట్టి ప్రకటనే చేశారు శ్రీ జైన్ నేడిక్కడ రాష్ట్ర వ్యవసాయ మంత్రులు రెండురోజుల సమావేశాన్ని ప్రారంభిస్తూ తృతీయ ప్రణాళికాంతానికి వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధిని సాధించ వలసి ఉందన్నారు

కేరళ, కాశ్మీర్ మంత్రులు మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, వ్యవసాయ శాఖను నిర్వహిస్తున్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ కట్జూ, కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్ రావు దేశ్‌ముఖ్, కమ్యూనిటీ అభివృద్ధి మంత్రి శ్రీ ఎస్ కె దే, కేంద్ర ఆహార శాఖ కార్యదర్శి శ్రీ కె ఆర్ చాప్లే తదితర అధికారులు యీ సమావేశానికి హాజరైన వారిలోగలరు-

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వ్యవసాయ శాఖోద్యోగులు కూడ యీ సమావేశంలో పాల్గొంటున్నారు

రాష్ట్రాల సహకారంతో గత నెప్పైంబర్‌లో భారత ప్రభుత్వం ప్రారంభించిన విస్తృత రబీ ఉత్పత్తి ఉద్యమం జయప్రదమైనదని ఆయనన్నారు సమావేశ ఎజండాలో రెండో అంశమైన ఖరీఫ్‌పంట ఉద్యమాన్ని ప్రస్తావించి ముందు ఏర్పాట్లు ప్రభుత్వ శాఖలు, కర్షకులు, ప్రజానాయకుల సహకారంతో వచ్చే ఖరీఫ్ ఉద్యమం సత్ఫలితాలనిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు

వ్యవసాయ విషయమై కొన్ని కమిటీల సిఫార్సుల విషయాన్ని కూడ శ్రీ జైన్ ప్రస్తావించారు

భారత ప్రణాళికల అనుభవం

తమకు ఉపయోగిస్తుందని ఆఫ్‌ఘన్ ప్రధాని దావూద్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 6

భారతదేశంలో సంపాదించిన అనుభవం ఆఫ్‌ఘనిస్థాన్‌కు ఉపయోగిస్తుందిగనుక ఉభయ దేశాల స్నేహసంబంధాలదృష్ట్యా భారతదేశ పంచవర్ష ప్రణాళికల అభివృద్ధిపట్ల ఆఫ్‌ఘనిస్థాన్‌కు చాల శ్రద్ధఉన్నదని భారత ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి-టి- కృష్ణమాచారికి ఆఫ్‌ఘన్ ప్రధాని చెప్పారు.

భారతదేశ వ్యవసాయ కార్యక్రమాలపట్ల ఆఫ్‌ఘన్ ప్రధాని సర్దార్ మహ్మద్ దావూద్ చాల వేడుకను కనబరిచారు- తమదేశం భారతదేశంలోని అనుభవాన్నుండి ప్రయోజనాన్ని పొందగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు

ఎన్నికల్లో ప్రజాభిప్రాయాన్ని తెల్సుకోవలసింది శ్రీ రంగాయే

—శ్రీ బసవ పున్నయ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 6

నాగపూర్ కాంగ్రెసు కావించిన భూసంస్కరణలతీర్మానాన్ని గురించి ప్రజాభిప్రాయాన్ని ఎన్నికలద్వారా సేకరించుకోవలసినది ఆచార్యరంగా కాని కాంగ్రెసు కాదని నేడు శ్రీ మాకినేని బసవపున్నయ్య అన్నారు

వెనుకటి నిర్ణయాల పునః ప్రకటనమే నాగపూర్ తీర్మానమనీఅదీ కాక పంచవర్ష ప్రణాళికాంతర్భాగవిషయమేననీ భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయకౌన్సిలర్ కార్యదర్శి శ్రీ బసవ పున్నయ్య తెలిపారు

నాగపూర్ తీర్మానాలపైఆచార్యరంగా అభిప్రాయాలు భూమి కమతాల గరిష్ఠ ప్రమాణ నిర్ణయానికి సహకార వ్యవసాయ విధానానికి ప్రతికూల్యంగా ఉన్నాయనీ ఈ ధోరణి భూస్వాములకులాభదాయకంగాని రైతాంగానికి కాదనీ శ్రీ బసవ పున్నయ్య అన్నారు

కాంగ్రెసు విధానం, కార్యక్రమాలకు వ్యతిరేకమైన పద్ధతుల్లో శిరంగా రాజాజీ, హనుమంతయ్య, లాల్ సింగ్, రాజాఆఫ్ పాటియాలాలు ధోరణిలో నడుస్తున్నారుఅని శ్రీ బసవపున్నయ్య అన్నారు

పల్లిపాడుసత్యాగ్రహ ఆశ్రమంలో గవర్నర్

నెల్లూరు, ఫిబ్ర 6

రాష్ట్రగవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ శ్రీమతి లలితా సచార్ తోపాటు 1920 ఏప్రిల్ లో పల్లిపాడులో మహాత్మా గాంధీ స్థాపించిన సత్యాగ్రహ ఆశ్రమాన్ని సందర్శించారు ఇక్కడకు 12 మైళ్ళ దూరంలో పెన్నానది ఒడ్డున ఆ ఆశ్రమం ఉన్నది,

గవర్నర్ ఆశ్రమవాసుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ యీ సందర్భంలో తాను జాతిపితవాయకత్వంలో ప్రజలు స్వాతంత్ర్య పోరాటాన్ని జరిపినరోజుల్ని స్మరిస్తున్నానన్నారు-

మహాత్మాగాంధీ మనమధ్య శ్రీ కనుగాంధీకూడా హాజరైనారు-

వస్తువుల రవాణా జాతీయం చేయబడదు

రోడ్‌ట్రాన్సుపోర్టు ఆపరేటర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ ఎస్. కె. పాటిల్ హామీ

బెంగుళూరు, ఫిబ్ర 6

అధమం వచ్చే ఐదు సంవత్సరాల వరకైనా ప్రభుత్వం వస్తువుల రవాణాను జాతీయం చేయగోరడంలేదని కేంద్ర రవాణాల మంత్రి శ్రీ ఎస్. కె పాటిల్ నేడిక్కడ 11వ అఖిల భారతరోడ్‌ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు

ప్రభుత్వ, ప్రయివేటు రంగాల మధ్య పరస్పర అంగీకారం సుహృద్భావం ఉన్నట్లయితే, ప్రయివేటు ఆపరేటర్లు సమర్థవంతంగా పనిని జరిపిస్తేనురో 50 సంవత్సరాల వరకూ వస్తువుల రవాణాను జాతీయం చేయాలనేఆలోచన ప్రభుత్వానికి రాకపోవచ్చునని ఆయనన్నారు

ప్యాసింజర్ రోడ్ ట్రాన్సుపోర్టును జాతీయంచేసే విషయమై దశలవారీగా ఒక కార్యక్రమాన్ని అమలు జరపాలనిందిగా ప్లానింగ్ కమీషన్ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించినదని శ్రీ పాటిల్ అన్నారు ప్రస్తుత ప్రయివేటు ఆపరేటర్లకు అంత యిబ్బంది కలగని విధంగానే వ్యవహరించాలని కోరడం జరిగింది

ఈ రెండు రోజుల సమావేశానికి మాజీ ఆరోగ్య మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ అధ్యక్షత వహించారు వివిధ రాష్ట్రాలనుండి 800 మంది ప్రతినిధులువచ్చి యిందు పాల్గొన్నారు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ తన అధ్యక్షోపన్యాసంలో రవాణా పరిశ్రమలో సహకార సూత్రాన్ని అమలు జరపాలన్నారు

50 వేలమంది బస్ యజమానులున్నారనీ అందు 95 శాతంవరకూ 5 బస్‌లకు ఎక్కువ లేనివారేననీ ఆమె అన్నారు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొంటే వీరి యిబ్బందులు తీరిపోగలవు

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ టి-ఎస్- సంజీవానం ప్రతినిధుల్ని ఆహ్వానించారు

నాగావళి వంతెన వ్యవహారం

విచారించడానికి ముగ్గురు ఇంజనీర్లతో కమిటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 6

శ్రీకాకుళం జిల్లాలో సాంగ్లివద్ద నాగావళి నదిపై ఉన్న వంతెన యీ మధ్య వరదల్లో కెడిపోయినందున దానిని తిరిగి బాగుచేయడానికై ఆలోచించేందుకు ముగ్గురితో ఒక కమిటీ ఏర్పాటుచేయబడినట్లు రాష్ట్ర రహదార్లమంత్రి శ్రీ ఎం. నరసింగరావు తెలిపారు

ఈకమిటీలో ఉన్నవారు శ్రీదివాకర్, శ్రీ హార్డికర్, శ్రీ ఎల్. వెంకట కృష్ణయ్యర్ (అందరూరాష్ట్రఇంజనీర్లు)

ఈవంతెన చెడిపోవడానికి కారణాలను విచారించాలని కూడా ప్రభుత్వం భావిస్తున్నది, మద్రాసు, బెంగాలుల్లో వంతెనలు కట్టే పద్ధతినే యీ వంతెనకూడా కట్టారట

స్టేట్ లైబ్రరీ విస్తరణ

స్టేట్ లైబ్రరీ విస్తరణను గురించి కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీమందుముల నరసింగరావు నేడు తెలిపారు

గ్రుడ్డి-చెవిటివారిపాఠశాల మెదక్-వరంగల్-నల్గొండ కరీంనగర్-మహబూబ్‌నగర్‌లలో బేసిక్ విద్యాపాఠశాలలునిర్మించేటప్పుడుయీస్కీముకూడా చేపట్టబడుతుందనిమంత్రిచెప్పారు

1958-59 బడ్జెటులో వీటికై రు 21 49 లక్షలు కేటాయించబడింది

ఇతర భవన నిర్మాణాలు

శ్రీకాకుళం ఆర్ట్సుకాలేజి, నెల్లూరు ట్రేనింగ్ కాలేజి, పెంటపాడులోని ప్రభుత్వ పోస్టు గ్రాడ్యుయేట్ ట్రేనింగ్ కాలేజి నిర్మాణాలు సాగుతున్నాయని కూడా ఆయన వివరించారు

తిరుపతి వెటర్నరీ కాలేజి, రాజేంద్రనగర్ హాస్టలు నిర్మాణాలుత్వరలో పూర్తవుతాయి రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల భవన నిర్మాణం పూర్తయిందనీ అదివ్యవసాయశాఖకు అప్పగిస్తామని శ్రీ నరసింగరావు అన్నారు

మండలిభవనానికి ఏర్ కండిషన్ సౌకర్యం

జూబ్లీహాలులో ఉన్న రాష్ట్రశాసన మండలి విభాగంలో త్వరలో ఏర్ కండిషన్ సౌకర్యం ఏర్పరచబడుతుంది

ఈఉదయం విలేఖరుల గోష్ఠిలో భవనాలశాఖ మంత్రి శ్రీ ఎం నర్సింగరావు యీవిషయం తెలియజేశారు ఇందుకు రు 1 67 లక్షలు ఖర్చవుతుందనీ పని బహుశా బడ్జెట్ సెషన్ అనంతరంచేపట్టబడుతుందనీతెలుస్తున్నది

పశ్చిమ బెంగాల్ శాసన మండలిలో గందరగోళం

కలకత్తా, ఫిబ్రవరి 6

పశ్చిమ బెంగాల్ శాసనమండలిలో నేడు కాంగ్రెసు, ప్రతిపక్షసభ్యులు ఒకరిపై ఒకరు కేకలు వేసుకోవడం బల్లల్ని గుద్దడంవలన గందరగోళ పరిస్థితి ఏర్పడింది

ఉపమంత్రి కణింఅలీమిర్జా, అదే నియోజకవర్గం (ముర్షిదాబాద్) నుండి ఎన్నికైన పార్లమెంటుసభ్యుడు ఇండో- పాకిస్తాన్ సరిహద్దు ఆవలినుండి వచ్చిన ప్రజల ఓట్లతో గెలిచారనీ, అందువలన భారత భూభాగంలోని ఆ ప్రాంతాన్ని ఆ ప్రజలకు బహుమతిగా యివ్వాలనుకొంటున్నారనీ ఆ ప్రాంతానికే చెందిన స్వతంత్రసభ్యుడు శ్రీ పన్నాల్ ఆరోపించిన ఫలితంగా యీ గందర గోళం కలిత్తినది

భిన్నవాదులంతా రంగ శిష్యులుకారు

వారుకాంగ్రెసునుండవైదొలగనిశ్చయించినందుకు శ్రీ బసవపున్నయ్య హర్షం

హైదరాబాద్, ఫిబ్ర 6

కాంగ్రెసునుండి కొందరు భిన్నవాదులు విడివడి ఇకపై రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షాలతో చేయికలిపి వ్యవహరించదలిచినందుకు భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ మాకినేని బసవపున్నయ్య నేడొక ప్రకటనలో హర్షం వెల్లడించారు

భిన్నవాదులంతా వామపక్షాల్లో చేరేట్లయితే ఎటువంటి విధానం అవలంబించాలన్న విషయమై రాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గం నేటినుండి విజయవాడలో జరిపే మూడుదినాల సమావేశంలో నిర్ణయిస్తుంది

ఆంధ్ర రాజకీయాల్లో అభివృద్ధి నిరోధక దక్షిణ పక్ష విధానాన్ని అనుసరించే ఎన్-జి- రంగా పద్ధతుల్ని గురించి చర్చిస్తూ శ్రీ బసవపున్నయ్య కాంగ్రెస్ భిన్నవాదులంతా రంగాను అనుసరిస్తారనుకోడంపొరబాటన్నారు భిన్నవాదుల్లోకూడా తెలంగాణవారు కొందరు భూసంస్కరణలను, అభ్యుదయ వాద చర్యలను కోరుతున్నారు ఆంధ్రలోని రంగా శిష్యులుకూడా చాలమంది ఆయన విధానాల నన్నింటిని అంగీకరించేట్లుగా లేరు అన్నిటికిమించి భిన్నవాదులందరూ ప్రజాస్వామిక ప్రజాభిప్రాయానికి విలువ ఇచ్చేవారే అని శ్రీ బసవపున్నయ్య అభిప్రాయం వెల్లడించారు

ఆచార్యరంగాను తన యిటీవలి ధోరణిని పునరాలోచించుకోవాలనీ నిజానికి దేశస్వాతంత్ర్యానికి ప్రముఖవారిగా పరిణమించేది యీ దక్షిణపక్ష వాదమేననీ శ్రీ బసవ పున్నయ్య విమర్శించారు వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లోని స్వార్థశక్తులన్నీ కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెసు తమకు కల్పిస్తూ వచ్చినరియాయితీల బలం అండచూసుకొని యిప్పుడు ధ్వజమెత్తి ప్రభుత్వ విధానాల్ని కాదంటున్నాయి, వీటిని పరాజయం పొందించాలి అని శ్రీబసవపున్నయ్య అన్నారు విదేశీ పెట్టుబడులు యథేచ్ఛగా దేశంలో ఉండాలంటూ వీరంతా ప్రధాని నెహ్రూ విదేశాంగ విధానాన్ని కూడా నెమ్మదిగా దుయ్యబడతున్నారని ఆయన పేర్కొన్నారు

కాంగ్రెసు వెలుపల ఉన్న ప్రజాస్వామ్య శక్తులతో చేయికలిపి పనిచేస్తున్న కాంగ్రెసులోని అభివృద్ధి నిరోధక శక్తులనుండి జాగ్రత్తగా ఉండాలని శ్రీ బసవపున్నయ్య ప్రజాస్వామ్య ప్రియులైన కాంగ్రెసు వారిని కోరారు ప్రజాస్వామ్య విధానాలకై ప్రజాస్వామ్య పక్షాలన్నీ ఏకమై నిలవాలనే కమ్యూనిస్టుపార్టీఆశిస్తున్నట్లు శ్రీబసవపున్నయ్య తన ప్రకటనలో చెప్పారు

శ్రీ సుందరయ్య రాజీనామా వార్త ఖండన

రాష్ట్రశాసనసభ ప్రతిపక్ష నాయకత్వానికి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య రాజీనామా ఇచ్చారన్న వార్తను శ్రీ మాకినేని బసవ పున్నయ్య కూడా నేడు ఖండించారు శానిపుడే కేంద్ర కార్యాలయం నుండి వస్తున్నానని అక్కడేమీ రాజీనామాలేఖ లేదనీ ఆయన అన్నారు

శ్రీ సుందరయ్య రాజీనామా వార్తను చెబుతున్న కారణాన్ని కూడా ఆయన ఖండిస్తూ ఆ పరిస్థితులలో రాష్ట్ర కమిటీని శ్రీ సుందరయ్య సమాలోచించారనీ ఎన్.జి ఓలకు ఎంతలాభం చేకూర్చాలో అంత చేకూర్చారనీ అన్నారు అణచివేతనోటు లేనందువల్లనే ఉద్యోగులకు కొంత లాభిస్తుందని శ్రీ సుందరయ్య అలా చేశారనీ కొంతలాభం పొందిన ఉద్యోగులు ఇక మరింత లాభం పొందడానికి ప్రయత్నించాల్సి ఉందనీ శ్రీ బసవ పున్నయ్య తెలిపారు మరో ఆరునెలలపాటు దేశంలో ఉండరు కనుక శ్రీ సుందరయ్య రాష్ట్ర కమిటీలన్నిటి నుండి రాజీనామా లేఖ నట్లాయన చెప్పారు

ఇండియాకు కెనడా ఆర్థిక సహాయం

ఒట్టావా ఫిబ్ర 6

భారతదేశ ఆర్థికాభ్యున్నతి కార్యక్రమానికి దోహదంచేసే నిమిత్తం 170 లక్షల డాలర్ల విలువగల నిత్యావసర వస్తువుల్ని భారతదేశానికి కెనడా అంగీకరించినట్లు విదేశాంగ వ్యవహారాల మంత్రి సిడ్నీస్మిత్ నేడిక్కడ ప్రకటించారు-

'నవశక్తి' పత్రికపై పరువునష్టం దావా

శ్రీ బి గజపతిరావుకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి

హైదరాబాద్ ఫిబ్రవరి 6

హైదరాబాద్ తెలుగు వారపత్రిక "నవశక్తి" పై పరువునష్టందావా వేయడానికి ఎల్క్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ [విజయవాడ] శ్రీ బి గజపతిరావుకు రాష్ట్రప్రభుత్వం అనుమతి నిచ్చినది ఆపత్రి కథ శ్రీ గజపతిరావుపై పరువునష్టం కల్గించే అంశాలను ప్రచురించింది

సి'బాదు కార్పొరేటర్ల అలవెన్సు హెచ్చింపు

సికింద్రాబాదు, ఫిబ్ర 6

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులు తమ అలవెన్సును సమావేశానికి రు 8-8 0 నుండి రు 10 కి పెంచుకొన్నారు

శ్రీ శాంతి గ్రంథాలయ సహాయార్థం రవాత్ మహాల్ టాకీసులో రేపు ఆదివారం 8 వ తేదీ ఉదయం 10 30 గంటలకు వినోబాభావారి "శాంతి" చలనచిత్రం ప్రదర్శించబడుతుంది-

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్,

ఆంధ్రనాటక కళాపరిషత్ ఉత్సవాలు

ఆంధ్రప్రదేశ్ ఉత్సవాలతుదిరోజు

1959 ఫిబ్రవరి 7 వ తేదీ శనివారం

సా॥ 3 గంటలకు "విధిలాలయము" ఏకాంకనాటక (హైదరాబాద్)

సా॥ 4 గంటలకు "తస్మాత్ జాగ్రత" నాటకం (బాపట్ల)

రాత్రి 8 00 గం॥కు "ఇదేమిటి" నాటకం (విజయవాడ)

రాత్రి 11 00 గం॥కు శ్రీమతి నీలం సాగరత్నమ్మచే బహుమతి ప్రదానము

శ్రీ నీలం సంజీవరెడ్డి (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)

టిక్కెట్లు ప్రసంగము గాంచెదరు

హై'బాద్-కార్పొరేషన్ 1959-60 బడ్జెట్

రెండు గంటల చర్చానంతరం ఫిబ్రవరి 13వ తేదీసమావేశం వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 6
1959-60 సంవత్సరానికి ప్రతిపాదించబడిన రు 7149 మిగులు బడ్జెట్ పై చర్చను నిన్న హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఫిబ్రవరి 13 వ తేదీకి వాయిదా వేసింది

మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ నేటి సమావేశానికి అధ్యక్షత వహించారు రెండు గంటలసేపు జరిగిన చర్చలో శ్రీయుతులు చంద్రిఖాన్ యాదవ్, రోషన్ అలీఖాన్, సయ్యద్ అహ్మద్ ప్రభృతులు పాల్గొన్నారు

మాజీమేయర్ల చిత్రపటాలు

స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడుకార్పొరేషన్ హాలులో మాజీ మేయర్లు శ్రీ బి- కిషన్ లాల్, శ్రీ షహబుద్దీన్ అహ్మద్ ఖాన్ల చిత్రపటాలను ఆవిష్కరిస్తూ వారి గుణగణాలను అభినందించారు విశేష కార్యక్రమం కూడ ఏర్పాటుచేయబడింది కార్పొరేషన్ సిబ్బందికి ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి బహుమతుల్ని పంచిపెట్టారు

గుంటూరులో ఆరోగ్య భీమా పథకం

కార్మిక కుటుంబాలకు విస్తరణ సందర్భంగా సభ

(స్వ-వి)
గుంటూరు, ఫిబ్ర 6

ఆరోగ్య భీమాపథకం క్రింద ఇన్స్యూర్ అయిన కార్మికుల కుటుంబాలకు గూడా వైద్యసహాయాన్ని అందజేసే స్కీము రిపబ్లిక్ దినం నాటినుంచి అమలునకు తేబడినసందర్భంలో ఇక్కడి స్టేటు ఇన్స్యూరెన్సు ఆస్పత్రి ఆవరణలో శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు మునిసిపల్ ఛైయిర్మన్ అధ్యక్షత తన సభజరిగింది బ్రిటింగ్ జూట్ మిల్స్ డిజిల్ ఇండియా మొదలయిన కంపెనీల కార్మికులు, డాక్టర్ పత్రికా ప్రతినిధులు సభకు విచ్చేశారు

శ్రీ జి సత్యం జాతీయ పతాకను ఎగురవేశారు బ్రిటింగ్ జూట్ మిల్లులో కార్మికశాఖ సహాయఅధికారిగా శ్రీ కమలాకరరావు జాతీయ గీతం గానంచేశారు

అనంతరం కార్మికశాఖాధికారి శ్రీ కె సుబ్రహ్మణ్యం, పథకంక్రింద ఈనాడు కార్మికులకే గాక, వారి కుటుంబాలకు కూడా వైద్య సౌకర్యాలు గల్గుతున్నవని, నిజంగా ఇది చాలా ఆనందింపదగిన విషయమనీ అన్నారు ఉద్యోగుల ఆరోగ్యభీమా వైద్యశాలకు ఒక వాన్, ఎక్సరే యంత్రం ఉండటం ఎంతో అవసరమని, ఈరెండు గనుక ఉన్నట్లయితే కొద్ది వ్యవధిలో పనులు పూర్తికాగలవనీ, గవర్నమెంటు ఆస్పత్రికి పోవునట్టి అవసరంగూడా ఉండదనీ అన్నారు ఈనగరంలో ఈ ఆరోగ్యభీమాశాఖ శాలూకు కార్యాలయంగూడా ఒకటి ఉండటం ఎంతైనా అవసరమనీ అన్నారు.

అనంతరం ఆస్పత్రి డాక్టరు శ్రీ కె వి కృష్ణమూర్తి శాస్త్రి, అదనపుజిల్లా మెడికల్ ఆఫీసరు డాక్టరు చౌదరి హేమలతా బట్టలనూలు మిల్లు కార్మిక ప్రతినిధి శ్రీ శివారెడ్డి జూట్ మిల్ కార్మిక సంఘ ప్రతినిధి శ్రీ నరసింహారావు అసిస్టెంటు లేబరు ఆఫీసరు శ్రీ కమలాకరరావు, ఏసిల్ ఇండియా కంపెనీ అకౌంటెంటు శ్రీ కె వి నరసింహారావు ప్రభృతులు మాట్లాడారు శ్రీ నాగేశ్వరరావు వందన సమర్పణచేశారు

నెల్లూరుజిల్లాపర్యటనలో గవర్నర్

నెల్లూరు, ఫిబ్రవరి 6

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్, శ్రీమతి లలితాసచార్ నేటి ఉదయం యిక్కడ వి ఆర్ కళాశాల గ్రౌండ్స్‌లో పోలీసుల పిల్లల విద్యాసాన్ని తిలకించారు గవర్నర్ ఎల్లలో ముచ్చటిస్తూ కొంత సేపు గడిపారు

అతరువాత ఆయన మునిసిపల్ ఆఫీసుకువెళ్లగా అధ్యక్షుడు శ్రీ ఎస సుబ్బారెడ్డి స్వాగతమిచ్చారు

చైతన్యకళామండలిచే ప్రథమ నృత్యనాటక ప్రదర్శనములు ఆదివారము 8 వ ఫిబ్రవరి సాయంత్రం 6-30 గంటలకు మహబూబ్ కాలేజి హైస్కూల్ హాలులో యేర్పాటు చేయబడినవి- శ్రీ కె-యస్- నారాయణ (ఎం-ఎల్-ఎ) ప్రారంభింతురు- శ్రీ కె-యస్ సుబ్రహ్మణ్యం (ఆంధ్ర జనత సంపాదకులు) అధ్యక్షత వహింతురు- ఈ సందర్భంలో చెప్పేవింటారుగా? అను ప్రవాసనం ఇదే (వా) లోకం? అను నాటిక శ్రీ దాస్, కుమారి సౌభాగ్యం నృత్యములు ప్రదర్శింపబడును

విళంబి సం॥ పుష్య బ॥ అమా రా 12-52 శ్రీవ రా 9 52 రా వ 1-53 మొ 8-34 వరకు
మహోదయ పర్వదినం
(శాలివాహన శకము 18-11-1880)
1959 ఫిబ్రవరి 7 శనివారము

ముందుకు పోయే దెవరు?

"ఇకముందుకు సాగిపోయేదెవరు? అస్త్రశస్త్రాలనూ, హింసా, ద్వేషాలనూ పెంపొందించేవారు తప్పకుండా దెబ్బతింటారు కాని హృదయంలో కరుణనూ, ప్రేమనూ నింపుకున్నవారూ, కరుణతో ఇతరులను వశీభూతం చేసుకోగలిగిన వారు మాత్రం ముందుకుసాగిపోగలరు"

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 ఫిబ్రవరి 7
శనివారము

అణుఆయుధాల పోటీ

ఈరోజు క్రొత్త క్రొత్త ఆయుధాలను ఉత్పత్తి చేయుటలో రష్యా, అమెరికాలు తీవ్రమైన పోటీ పడుచున్నవి ఈ పోటీ యొక్క పరిణామము తుట్టతుదకు యేమి కానున్నదో తెలియదు నిరాయుధీకరణమును గూర్చిన చర్చలు, సమావేశాలు, ప్రయత్నాలు ఇప్పటివరకు ఫలప్రదము కాలేదు సత్వర భవిష్యత్తులో ఇందువలన సత్ఫలితాలు కలుగునని ఆశించుటకు అవకాశముగూడ లేదు మొత్తముమీద యీ సారి మరొక ప్రపంచ యుద్ధమేవచ్చినచో సమస్తజగత్తు సుడి గుండములో పడి, భస్మీపటలము కాగల ప్రమాదము గోచరించుచున్నది

అణుశక్తిని మరియు తత్సంబంధమైన విజ్ఞానమును ఘోర మారణాయుధాలను ఉత్పత్తి చేయుటకు శక్తిగల రాజ్యాలు యీ నాడు రష్యా, అమెరికాలు మాత్రమే ఇంగ్లండు యేదో కొద్దిగా అణుశక్తినిగూర్చి పరిశోధనలు చేయుచున్నప్పటికిని ఇందులో తగినంత అభివృద్ధిపొందలేదని చెప్పవలసియున్నది ఫ్రాన్సుదేశము యీ రంగములో చాలవెనుకబడియున్నది కావున యీ విషయములో పోటీ అమెరికా-రష్యాల మధ్యనే జరుగుచున్నది ఒకరిని మించి, మరొకరు యీ రంగమున విజృంభించుటకు ప్రయత్నించుచున్నారు ఈ ప్రయత్నాలను చూచి ప్రపంచము భయకంపితమగుచున్నది ఇప్పటికైనను అణుఆయుధ ప్రయోగాలను నిలుపుదల గావించి, అణుశక్తిని నిర్మాణాత్మక కార్యక్రమాలకుఉపయోగించుటకు యీ ఉభయ రాజ్యాలు ఒప్పందము చేసికొనినచో, ప్రపంచమును ప్రళయమునుండి రక్షించినవారు కాగలరు

ఈ మధ్య రష్యాలో జరిగిన ఒక సమావేశమునందు ప్రసంగించుచు రష్యా రక్షణమంత్రి తమవద్ద అపారమైన అణుఆయుధ సంపద కలదని ఉద్ఘాటించియున్నారు ఈ ఉద్ఘాటన అమెరికా మరియు పాశ్చాత్య రాజ్యాలకు హెచ్చరికగా ఉద్దేశింపబడినదిగడచిన కొన్నివారాలలో అమెరికా, రష్యాల మధ్య విభేదాలు మరింత అతిశయించినవి జర్మనులోని బర్లిన్ సమస్య యీ విధమైన విభేదాల పెరుగుదలకు కారణ భూతమైన సమస్యలలో నొకటి రష్యా రక్షణమంత్రితమ ప్రసంగములో అణు ఆయుధ సంపదలో పాశ్చాత్య రాజ్యాలు తమకన్న చాల వెనుకబడియున్నవనికూడ నొక్కి చెప్పినారు

అమెరికా యీ విషయములో రష్యాకన్న కొంతవెనుకబడియున్నట్లు తోచుచున్నది అధునిక విజ్ఞానరంగమున రష్యా అమెరికాలు సాధించిన విజయాలు అద్భుతమైనవి హెచ్చుతగ్గులమాట యెట్లున్నప్పటికిని యెవరు కొంత ముందున్నప్పటికిని, యెవరుకొంత వెనుకబడినప్పటికిని, యీ సందర్భమున ఒక సత్యమును అగ్రరాజ్యాలు అన్నియును గమనించవలసియున్నవి అధునిక విజ్ఞానమును మానవాభ్యుదయమునకు ఉపయోగించవలసియుండును మానవసంహారమునకు ఉపయోగపడు విజ్ఞానమును గూర్చి గర్వించుట సమంజసము కాజాలదు తమ మధ్య అభిప్రాయ భేదాలను పట్టుదలలను శత్రుత్వములను, పగసాధించుకొనుటలను పురస్కరించుకొని ప్రపంచమును అగ్నికీలలకు ఆహుతి జేయు ప్రయత్నాలను ఉభయ రాజ్యాలు విరమించవలసియుండును. ఈ దృక్పథముతో అణు ఆయుధ ఉత్పత్తి మరియు ప్రయోగాల నిలుపుదలనుగూర్చి యీ రాజ్యాలు ఒక ఒడంబడికను చేసికొని జగత్‌కల్యాణమునకు మార్గదర్శకత్వము వహించవలెనని సకలప్రపంచము కోరుచున్నది రష్యా, అమెరికాలు యీ కోరికను పాటించవలసిన అవశ్యకత కలదు

బస్సు ఆపి దోపిడీ, కాల్పుల్లో ఒకరి మృతి

రవేల అస్తినష్టం

నౌగాంగ్, ఫిబ్రవరి 6

ఇక్కడికి మూడుమైళ్ళ దూరానగల పలసాని గ్రామంలో ఒక ప్రయాణీకుల బస్సుపై దొంగలగుంపు తుపాకి కాల్పులు జరుపగా ఒకరు చనిపోయారు, మరో 12మంది గాయపడ్డారు ఈ బస్సులో ఉన్నవారంతా అమ్మకం దార్లు దుకాణదారులు వీరంతా మొత్తం 40 మంది ఉన్నారు

ఒక వంతెనదగ్గర రోడ్డుకు అడ్డంగా ఒక దొంగను పడవేసి దారిలాచిన దొంగలు బస్సును ఆపారు ఈ దోపిడిలో 11 వందల రూపాయల నగదు తోపాటు 5 వేల రూపాయల ఆస్తి పోయింది

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

ఫిబ్రవరి 21న మాక్మిలన్ రష్యా పర్యటన

పిమ్మట ప్యారిస్‌కు కూడా ప్రయాణం

లండన్ ఫిబ్రవరి 6

బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ ఫిబ్రవరి 21న బయలుదేరి రష్యా పర్యటనకు వెళ్తాడు ఆయన రష్యాలో 7 నుండి 10 దినాలవరకూ పర్యటించగలడని నిన్న అధికారికంగా ప్రకటించబడింది

మాక్మిలన్ వెంట విదేశాంగశాఖ కార్యదర్శి సెల్విన్ లాయిడ్ కూడా ఉండగలడట

మాస్కోకు వెళ్ళి రష్యాపర్యటన ముగించిన పిమ్మట శ్రీ మాక్మిలన్ ఫ్రెంచి ప్రభుత్వానికి తెలియ జేశాడట

గాంధీజీ-లింకన్

[శ్రీ ఎ. ఎం. రాజా]

7

1865ఏప్రిల్ నెల తొమ్మిదో తేదీ ఆదివారం మధ్యాహ్నం అంతటా ప్రశాంతంగా ఉన్నది శాంతి వెల్లివిరుస్తున్నది ప్రెసిడెంటు చూపులో ఆనాటి శాంతి లక్షణాలు ప్రతిబింబిస్తున్నవి

ఒక యుద్ధం ముగిసి శాంతి సౌభాగ్యాలతో కూడిన భవిష్యత్తు కనపడుతున్నది అంతః కలహములో అళువులు జాసిన అయిదువందల మంది ప్రాణత్యాగ ఫలితం ఊరికే పోదన్న ఆశాభావం ఆయనలో గూడుకట్టుకొన్నది

ఆనాటి మధ్యాహ్న ప్రశాంతసమయంలో రివర్ క్వీన్ నౌక నిశ్చల పొటమాక్ నదీ జలాలలో వాషింగ్టన్‌కు తిరుగు ప్రయాణం చేస్తున్నది విజయానందంలో అంతఃకలహాంతం చూచిపొమ్మని తనసేనాని పంపిన ఆహ్వానాన్ని మన్నించి అమెరికా పదహారవ ప్రెసిడెంటు అబ్రహాంలింకన్ వెళ్ళి తిరిగివస్తున్న దృశ్యమది సేనాని యూలిసస్ సింప్సన్ గ్రాంట్ ఆనందంలో ఆయన పాలు పంచుకొన్నారు

ఈ ప్రయాణం కూడా వృథాగా జరిగేదికాదనే ప్రెసిడెంట్ విశ్వాసం సాయం సంధ్యారుణకాంతులలో ఆ నిర్మల వాతావరణంలో రివర్ క్వీన్ నౌకపై వయనిస్తున్న ప్రెసిడెంటు హృదయం సంతృప్తానంద భరితభావాలతో డోలాయమానంగా ఉన్నది ఎందుకుఉండదు? ఆయన ఆశయం ఈడేరింది కోరికతీరింది భ్రాతృహత్యలతో కూడిన అంతఃకలహము అంతరించింది దేశంలో శాంతినెలకొన్నది

కొద్దిరోజులకు ముందు పీటర్స్‌బర్గు రిచ్‌మండ్‌లను కోల్పోయారు లింకన్ రిచ్‌మండ్ సమీపానే ఉన్నాడు కాన్‌ఫెడరేట్ రాజధాని నగరము వెళ్ళుదామా అనుకొన్నాడు శిథిలమయిన ఆనగరం బావురుమంటున్నది కొద్దిమంది నీగ్రోలు మాత్రం ఎముకలు విరుచుకుంటూ మట్టి త్రవ్వుతున్నారు

వాళ్ళు తల ఎత్తి చూచారు తమ కళ్ళను తామే నమ్మలేకపోయారు పొడుగుపాటి ఒక్కపలచనివ్యక్తి ఒకరు సమవంకరావటం గమనించారు ఆ వచ్చేది తమ ప్రెసిడెంటు అని గుర్తు తెలియగానే వాళ్ళముఖాలు వికసించినవి నోరారనవ్వుతూ ఆనందం వెల్లడించుకొన్నారు పసిపిల్లల్లాగా లింకన్ చుట్టూచేరారు బాపూ అని పిలిచి బిగ్గరగా పాడుతూ గంతులువేయసాగారు, కొందరు సాష్టాంగపడి ఆయన పాదరక్షలు ముద్దిడుకోబోయారు

ఇదంతాచూచి, అబ్రెరువు చెందిన చిత్తరువులాగా నిలబడి పోయాడు ఎట్లాగో తెప్పరిల్లుకొని వాళ్ళు అట్లా తనముందు సాష్టాంగపడటం తప్పుఅని మాత్రం చెప్పగలిగాడు ఇదేమిటి మనుషులముందు మనుషులు సాష్టాంగ పడవచ్చా తప్పు దేవునికి సాష్టాంగ పడి నమస్కరించండి ఇకనుంచి మీరు అనుభవించనున్న స్వేచ్ఛ ప్రసాదించినందుకు ఆ భగవంతునికి మీ కృతజ్ఞత తెలపండి, నా దేముందికి నిమిత్త మాత్రుడిని స్వేచ్ఛ మీ జన్మహక్కు అందరికీ ఇచ్చినట్లే దేవుడు అదిమీకూ ఇచ్చాడు' అన్నాడు

లింకన్‌కి ఆనాడు తెలియదు- ఆ నాటి ఆ దృశ్యంవంటిదే ఆతరువాత ఏడు దశాబ్దాల అనంతరం అక్కడికి అనేక ఆమడలదూరాన ఉన్న మరొక దేశంలో కనపడుతుందని అటువంటి మహనీయుడే మరొకరు చూడబోతారనిగానీ లింకన్ ఎరుగడు కాని అది జరిగింది ఆయనను దేశ ప్రజలంతా మహాత్ముడని పిలుచుకొనేవారు

బాపూ అని సంబోధించుకొని గౌరవించేవారు అది భారతదేశం ఆయన గాంధీజీ- వెనుక చిక్కిఉన్న వర్గాల ప్రజలు ఆయననుచూచి నాటిలింకన్‌ను చూచిన నీగ్రోలలాగానే వాత్సల్య ధారాసంచితులైనారు తమ ఉన్నతికి ఉద్ధరణకు కంకణం గట్టుకొన్న ఆయన్ను చూచి సంతృప్తులైనారు ఈ లోకోత్తరు లియవురిలో ఒకర్ని తలచుకొంటే మరొకరు స్ఫురణకు రాకమానరు

అక్కడ రివర్ క్వీన్ నౌక మందగమనం సాగిస్తున్నది రిచ్‌మండ్ శిథిలావశేషాలు దృక్పథంనుంచి మరుగైనవి విసుగెరుగనిచక్రవర్తి ప్రెసిడెంట్ షేక్స్‌పియరు విరచిత మేక్బెత్ నాటక కావ్యం తెరిచి కొంచెంసేపు అందలి ముఖ్య ఘట్టాలు కొన్ని చదివి అనుచరులకు వినిపించాడు లింకన్ అందలి మరణఘట్టం చదివి పుస్తకం మూసివేశారు ఇదేదో అశుభాన్ని సూచిస్తున్నది

వారమైనా తిరుగలేదు జాతిపిత నిహతుడైనాడు ద్రోహచింతనం వికటాట్టహాసం చేసింది జాన్‌విల్కిన్స్ బూత్ జాతిపితనుబలిగొని పితృహత్యా మహాపాతకానికిఒకచరిత్ర కూర్చాడు

అతడొక నటుడు- చూడటానికి రూపురేఖలు బాగా ఉంటవి బాహ్యసుందరుడు- వాళ్ళవంశంలో తరతరాలుగా నటనవృత్తిగా ఉండేది- అతని తండ్రి జూనియస్ బ్రూటస్- గొప్ప షేక్స్‌పియేరియన్ నటుడుగా పేరు సంపాదించాడు అతని అన్న ఎడ్విన్ కూడా నటనలో మంచిపేరు తెచ్చుకొన్నాడు- వంశం ప్రతిష్ఠ ఇనుమడింపచేశాడు-

జాన్ విల్కిన్స్ బూత్ కి 26 వళ్ళు అంతచిన్న వయస్సులో నేలకడు జీవితయాత్రలో ఒక విభ్రాంతుడైనాడు కారణంకూడా కొరమూలిగవాడివనిఅనుకొంటూ ఉండేవాడు అన్న పేరుప్రతిష్ఠలుచూచి అతనికి మరీ కన్నుకుట్టింది ఈ నాటకాలలోకంటే అసలు లోకంలోనే పెద్ద కీర్తి సంపాదించాలనుకొన్నాడు

ఇందుకు అతడు చేసుకొన్న పథకం చాల సూక్ష్మమైంది ప్రెసిడెంట్‌ను అపహరించుకొని దక్షిణాదికి తీసుకువెళ్ళుదామని అతని యోచన అట్లా చేస్తే దక్షిణాది నాయకులు చెప్పేపరతుల ప్రకారం అంతఃకలహం ముగిసిపోతుందని అతని వెర్రినమ్మకం ఇదంతా జరిగితే తన కీర్తి ప్రతిష్ఠలకిక అంతుండదనుకొన్నాడు తలకుకిరీటం తనకు భోగభాగ్యాలు ఒక్క దెబ్బను వచ్చి పడతాయనుకొన్నాడు

బూత్ తన ఈనాటకానికి రంగస్థలం తయారు చేసుకొన్నాడు కొందరు తనబోటి వెర్రిబాగులవాళ్ళని పోగుచేసుకొన్నాడు తన కథావాయక కూటమిక నిర్వహణకు కావలసిన ఏర్పాటు చేస్తున్నాడు తన కారాగణం సహాయంతో ప్రెసిడెంట్ అపహరణకు సిద్ధపడ్డాడు కాని ప్రెసిడెంట్‌ను చేరటం, పట్టుకుపోవటం అందనిమానిపండు వచ్చి చివరికి తెలిసివచ్చింది

అంతర్యుద్ధం అయిపోవస్తున్నది తన పాచిక పారలేదు అతనిలో అంతర్యుద్ధం ప్రారంభమయింది ఇది కాకపోతే ఇటువంటిపని మరేదైనాచేయాలనుకొన్నాడు లింకన్ అపహరణ సాధ్యపడకపోతే అసలులింకన్‌హత్యకే పూనుకొని అజరామరమైన కీర్తి తెచ్చుకోవాలన్న దుష్టతలంపు బూత్‌తలలో మెదిలింది

పద్దెనిమిది వందల అరవై అయిదు ఏప్రిల్ నెల పధ్నాలుగవతేదీ ఆ రోజు గుడ్ ఫ్రైడే పండుగ సాధారణంగా ఆ రోజు థియేటర్లకు (నాటకాలకు) అట్టే ప్రేక్షకులు రారు కాని ఆవేళ ఫోర్డు థియేటర్ నిండిపోయింది ఆ నాడు 'అవర్ అమెరికన్ కజిన్" నాటకం వేస్తున్నారు ఈనాటకానికి ప్రెసిడెంట్ లింకన్, సేవాని గ్రాంట్ వస్తారనుకుంటున్నారు లింకన్ మానివేద్దామనుకొన్నాడు అయినా ఎదుటివారి మనస్సు నొప్పించటం ఎరుగని మనిషి అంగీకరించాడు గనుక వెళ్ళాడు

రాత్రి ఎనిమిది గంటల వలజైనిమిషాలప్పుడు లింకన్, సతి మిత్రసమేతంగా వచ్చారు ప్రేక్షకులు హర్షధ్వానాలతో ప్రెసిడెంటుకు స్వాగతం చెప్పారు ఆయన వారికి ప్రత్యభివాదంచేసి, కూర్చొని తదేకంగా నాటకం చూస్తూ ఏదో ఆలోచనా సముద్రంలో మునిగి ఉన్నారు

పదిగంటలయింది ప్రేక్షకులంతా నాటకంలో హాస్యరసభరిత దృశ్యాలు తిలకిస్తూ అందులోనిమగ్నమైఉన్నారు మృత్యుదేవత తనను పరించివచ్చి ఏ మూలనో ఉండి నిక్కి చూస్తున్నదని లింకన్ అనుకోలేకపోయివారు

బూత్ ప్రక్కనే ఉన్న పానశాలకు వెళ్ళి పొట్టలో ఉన్న కొంచెం బ్రాందీని మత్తు పానీయంతో నింపివేశాడు పూర్తిగా మైకం ఎక్కించుకొన్నాడు తాను ఏమేమి చేయాలో అంతకు ముందే అనుకున్నాడు ఆ ఆలోచనలు ఆచరణలో పెట్టటానికి సిద్ధమైనాడు చప్పుడు కాకుండా అకిరాతకుడు ప్రెసిడెంటున్నచోటికిచేరాడు మెల్లగా ఎస్తోలు తీసి అబ్రహాం లింకన్ తలకు గురిపెట్టాడు మీటనొక్కాడు లింకన్ తల నేల కొరిగింది శరీరం కుర్చీలో చేరగిలపడింది- మళ్ళీ స్పృహరాలేదు మరునాడు ఉదయం ఏడు గంటలు నాలేవేళకు లింకన్ అసువులు బాసినాడు యుద్ధశాఖామంత్రి స్టాంటన్ లింకన్ శవంపైపు తేరిపారజూచాడు 'ఒక సత్పురుషుడు అమరుడు అయినాడు- ఇప్పుడాయన యుగపురుషుడైనాడు అంటూ బొటబొట కన్నీరు రాల్చాడు

ఆ తరువాత ఒక శతాబ్దం అనంతరం సరిగా ఇదే విధంగా ఒక హంతకుని చేతిలో మహాత్మాగాంధీ నిహతుడైనప్పుడు జీవించి ఉన్న బెర్నార్డుషా కవి అన్నట్టు అతి మంచితనంకూడా ప్రమాదకరమే

లింకన్, గాంధీ తార తమ్యాలు

మహాత్మాగాంధీ, అబ్రహాంలింకన్ జీవితాలలో స్పష్టమయిన పోలికలు కొన్ని కనపడుతుంటవి ఇద్దరి విషయములోనూ తమ తమ ప్రజాహిత జీవనాలు వారివారి స్వీయ అంతరంగిక జీవితాలను క్రమేపి అదృశ్యం గావించినవి కడకు వారికి అంతరంగికజీవితం అంటూ లేకుండా పోయింది ఇద్దరూ ధర్మనిరతులు తాము నమ్మిన ధర్మం కోసం తమ సర్వస్వాన్ని,కడకుప్రాణాలను సైతం త్యాగం చేయడానికి ఇద్దరూ సిద్ధమైనవారే మహాత్ముడుఅస్పృశ్యతా నివారణకుసాగించిన ఉద్యమం వంటిదే లింకన్ నీగ్రోల బానిసవృత్తి నిర్మూలనకు సాగించింది కూడాను చివరికి ఇద్దరూ ఒకే విధంగా హంతకులచేత అసువులు బాసినారు

ఇక వారిమధ్యగల తేడాలుకూడా తక్కువయినవేమీకాదు లింకన్ ప్రధానంగా రాజకీయవాది రాజకీయవేత్త- గాంధీజీ మహర్షి ఆయన సాంఘిక సంస్కర్త లింకన్ స్వతంత్రప్రజాకూటానాయకత్వం వహించగా గాంధీజీ పరాధీన జాతికి సారథిగా ఉన్నాడు లింకన్ ఆయుధబలంతో పోరాటంసాగించాడు గాంధీజీ ఆత్మబలంతో పోరుసల్పాడు హింసను అహింసతో ఎదిరించాడు,

గాంధీజీవలెనే అబ్రహాం లింకన్ కూడ తనజీవితకాలంలో చరిత్రసృష్టించారు అయితే లింకన్ గొప్పతనం ఆయన అనంతరం హెచ్చుగా బయటపడింది లింకన్ నిరుపేద కుటుంబంలో పుట్టి బాల్యంలో అతికష్టమైన జీవితం సాగించాడు యౌవ్వనంలో రెక్కలు విరుచుకొని చాకిరీచేశాడు లింకన్ జీవితకాలంలో అంతరంగిక జీవితంలోనూ ప్రజాహిత జీవితంలోనూ ఎన్నో తుపానులు ఎదుర్కొనవలసి వచ్చింది

గాంధీజీవలెనే లింకన్ కూడా తన సరసన, రుజువర్తనాలతో అందరి మన్ననలకు పాత్రుడైనాడు లింకనుతో పరిచయమున్నవారెవరినైనా ఆట్టే ఆకట్టివేయగల ఒక వింతశక్తి లింకన్‌లో ఉన్నది రాజకీయాలలో పైకిపోవటానికి కావలసిన పలుకుబడు లేవీ ఏమాత్రంలేని లింకన్ తన దృఢ స్వతంత్రధోరణివల్ల లక్ష్యశుద్ధి మూలముగా క్రమంగా దేశవిధాన సభలలో ప్రవేశించాడు ఆయన నోరు విప్పితే అందరూ ఎంతో శ్రద్ధగా వినేవారు అబ్రహాం లింకన్ ఎన్నో పోరాటాలలో పాల్గొన్నారు అయితే తాను ధర్మమని న్యాయమని నమ్మినపక్షాన్నే ఎప్పుడూ పోరాడాడు

మహాత్మునికి వైయక్తిక ఆధ్యాత్మిక జీవితమే సమస్త మనుజ యత్నాలకు ముఖ్యలక్ష్యంగా ఉండేది రాజకీయాలు ఆర్థికాలు, తదితర సాంఘిక కళాపాలన్నీ కూడా వైయక్తిక ఆధ్యాత్మిక జీవితాన్ని పెంపొందించేవిగా ఉండాలి మత అసహనమూ ఆర్థికంగా పేరాశ ఇవే తరచు ప్రాబల్యం, దోపిడివంటి వాటికి కారణమంటూ రాయన తనుక ప్రతివిషయంలోనూ అహింసపరమధర్మమనీ మనఃపూర్వకమైన సహనబుద్ధి, నిరాడంబరతతో దానిని బలపరచాలని మహాత్ముడు కోరుకాడు

ఆ శతాబ్దంలోనెల్లా గొప్పదైన అమెరికా అంతర్యుద్ధం 1861-64 ల మధ్య జరిగింది లింకన్ తనకు ఇష్టం లేకపోయినా ప్రెసిడెంట్‌గా అంతర్యుద్ధం ప్రకటించక తప్పలేదు ఆ యుద్ధం ముగిసినంతనే శిక్షలన్నీ నిలిపివేయదగిన శాంతి ఆ నన్న మయిందని భావించాడు నూతన జీవనం సాగించడానికి ప్రతి ఒక్కరికీ అవకాశం ఇవ్వాలని భావించాడు హృదయంలో ఎవరిమీద ఆయనకు కోపంగాని ద్వేషంగాని లేవు ఆయన కరుణ ప్రేమ భావాలలోనుంచి వెలువడించే ఆయన చేసిన గెట్టిస్‌బర్గు మహోపన్యాసం అది చేయటానికి పట్టింది రెండు నిమిషాలే అయినా అది తరతరాలకు అమృత స్రవంతిగా నిలిచిపోయింది

ఆ 1865 లో గుడ్ ఫ్రైడే నాడు లింకన్ హంతకునిచేత అసువులు బాసినాడు జాతి తండ్రిని కోల్పోయిన బిడ్డవలె జావురుమన్నది ప్రపంచం అంతా ఆయన మరణానికి కంట తడిపెట్టింది

ఆనాడు అమెరికన్ జాతి పొందిన ఖేదం వర్ణింపనలవి కానిది అటువంటి ఘోర శోకభారాన్నే మహాత్ముణ్ణి 1948 లో ప్రార్థన సమావేశంలో ఒక హంతకుడు పొట్టన బెట్టుకున్నప్పుడు భారతజాతి అనుభవించింది

చరిత్రలో మహాత్మాగాంధీ అబ్రహాం లింకన్‌ల వలె ప్రజల హృదయాలను చూరగొని, వారి దృష్టిని ఆకట్టి వారిలో జాగృతి కలిగించిన నాయకులు మరెవరూ లేరు

జాతి పిత అని ఆప్యాయంగా తదుతమ ప్రజలు పిలుచుకునే ఈ అమరజీవులిద్దరూ చేసిన బోధలు సమస్త మానవ కోటికి సొంతం అయిపోయే దాకా విస్తరిల్లుతూనే ఉంటవి

జర్మన్ శాంతిసమాలోచనలు

వారం రోజులలో

పాశ్చాత్య రాజ్యాల జవాబు

లండన్, ఫిబ్రవరి 6

జర్మన్ శాంతి సమాలోచనలను గురించినరష్యాప్రతిపాదనకుపాశ్చాత్య అగ్రరాజ్యాలు ఒక వారం రోజులలో జవాబు పంపుతాయని అభిజ్ఞరాజకీయ వర్గాలద్వారా తెలుస్తున్నది

వాషింగ్‌టన్‌లో నాల్గు అగ్రరాజ్యాలవారు కూడి ముసాయిదా తయారు చేస్తున్నారు

జవాబు పంపిన తర్వాత జర్మన్ సమస్యను గూర్చి వీరు చర్చిస్తారని కూడా తెలుస్తున్నది

